19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 09 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

## ఎస్ఐ దత్తాద్రికి ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో గల జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డిసిఆర్బి) లో సబన్స్పెక్టర్ గా పనిచేస్తూ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన దత్తాద్రి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన దత్తాద్రిని ఎస్పీ అభినందించి పదోన్నతి చిహ్నంగా మరొక స్టార్ ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందన్నారు. లభించిన పదోన్నతి ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించే విధంగా ముందుకు సాగాలని సూచించారు.






### బాధితుల సమస్యలకు

## తక్షణ పరిష్కారానికి చర్యలు




◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను

2లో

## ప్రజా సౌకర్యమే ప్రధానం

◆పోలీస్ క్వార్టర్స్ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలి

◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 8: ప్రజా సౌకర్యమే ప్రధానమని, జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల పోలీస్ క్వార్టర్స్ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి. అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు రద్దీ ఎక్కువగా ఉండటం వలన ఈ మధ్యలో ఒక్క పెట్రోల్ బంక్ లేదని, ప్రజల రద్దీ రోజు రోజుకు పెరిగిపోతుందని, జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ఉన్న పోలీస్ క్వార్టర్స్ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు 2023 చర్యలు తీసుకున్నప్పటికి కార్యరూపం దాల్చలేదన్నారు. పోలీస్ క్వార్టర్స్ స్థలాన్ని వాణిజ్యపరంగా వాడుకొని దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని పోలీస్ డిపార్ట్మెంట్ వెల్ఫేర్కు వినియోగించవచ్చన్నారు. పోలీస్ క్వార్టర్స్ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు జిల్లా ఎస్పీ అశోక్కుమార్కు వినతిపత్రం అందించినట్లు, ఆయన ఈ విషయమై సానుకూలంగా స్పందించారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తుమ్మడిహెట్టి వద్ద బ్యారేజి నిర్మాణం చేపట్టకుండా మేడిగడ్డ వద్ద నిర్మించడం వలన అనేక తప్పిదాలు జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేయకుండా తుమ్మడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రూ.10వేల కోట్లతో తుమ్మడి హెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టవచ్చని, దీంతో ఎల్లంపల్లి వరకు నీటి సరఫరా చేయవచ్చన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, టి.విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కొత్త మోహన్, గాజెంగి నందయ్య, మన్సూర్, దుర్గయ్య, రాధాకిషన్, జున్ను రాజేందర్, భీరం రాజేష్, అద్నాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్ డైరీ ద్వారా

## పాడి రైతుల జీవితాల్లో వెలుగులు

◆కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (08) :** కరీంనగర్ డైరీ ద్వారా పాడి రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతూ రైతులకు అండగ నిలుస్తు పాల పరిశ్రమలో రాణిస్తు న్నారని జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కరీంనగర్ డైరీ పాలకేంద్ర విక్రయ కేంద్రాన్ని బొల్లం మహేష్ ఎర్పాటు చేయ్యాగా కరీంనగర్ డైరీ చైర్మన్ చెల్మెడ రాజేశ్వర్ రావు తో కలిసి విక్రయ కేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగం తో పాటు, పాల ఉత్పత్తి ద్వారా రైతులు ఆదాయ వనరులు సృష్టించుకుని వారి జీవితాల్లో వెలుగు నింపుకునేందుకు సంస్థ వారికి సహకారం అందిస్తుందని కరీంనగర్ డైరీ ద్వారా దాదాపు లక్ష కుటుంబాల్లో వెలుగు నిండు తున్నాయ న్నారు. యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక వనరులు సృష్టించుకోవలని సుచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే సంజయ్, డైరీ చైర్మన్‌రాజేశ్వర్ రావును నిర్వాహకులు

2లో

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికా రులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహ రించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 29 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలు

**చురకలు,విలేఖరి,వెల్గటూర్, సెప్టెంబర్ 8 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామాలలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై పది రోజుల పాటు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించునున్నట్లు,ఈ సందర్బంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయం లో వీటికి సంబందించిన రికార్డులను తనిఖీ బృందాలకు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీఓ కృపాకర్, సంబంధిత ఏ పి ఓ తెలిపారు.

## పెండింగ్లోని ఫీజు రియింబర్స్మెంట్లను విడుదల చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల,సెప్టెంబర్ 8 :** పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో తెలంగాణ ప్రభుత్వం జాప్యం చేస్తుందని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ సుమారుగా 8500 కోట్ల రూపాయల బకాయిలు పేద విద్యార్థులకు అందించకుండా గత మూడు సంవత్సరాల నుండి కాలయాపన చేస్తుందన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తుందని, బకాయిలు విడుదల చేయకపోతే కాంగ్రెస్కు కూడా అదే గతి పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేవంత్, గణేష్, యశస్వి, మణిదీప్, నిఖిల్, తౌఫిక్ పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్రోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



**చురకలు విలేకరి,జగిత్యాల, సెప్టెంబర్ 8 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో కనక దుర్గా సేనా సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2వరకు నిర్వహించనున్న దసరా శరన్నవరాత్రోత్సవాల కరపత్రాన్ని శ్రీమాన్ వంటి వేణుగోపాల కౌశిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 22న అమ్మవారు ఊరేగింపుగా బైపాస్ రోడ్డు నుండి టవర్ మీదుగా మండపానికి చేరుకుంటారని, గోవిందుల రాధాకృష్ణ ఋత్వికుల ఆధ్వర్యంలో కలశస్థాపన చేసి భవానిదీక్షల స్వీకరణ జరుగుతుందని, ప్రతి ఒక్కరు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎలగందుల శ్రీనుకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 08 :** ఎల్లారెడ్డిపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీవాసుడు అయిన ఎలగందుల శ్రీను పిహెచ్ డిడాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించిన ఫ్యాక్స్ చైర్మన్, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, పలువురు రెడ్డి సంఘం నాయకులు, ముత్యాల ప్రభాకర్ రెడ్డి,యమగొండ బాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమం లో ఎలగందుల నర్సింలు,బందారపు బాల్రెడ్డి,దూస శ్రీనివాస్, ఉషి సతీష్, ఎలగందుల రాజశేఖర్ పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో

# నిత్యవసర సరుకులు పంపిణీ

**-ఆకలి తీర్చిన చేయి ఎప్పటికీ ఖాళీ కావద్దు- సింగరేణి యువ బలగం ప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 8 :** ఆర్జి త్రీ పరిధిలోని ఓసిపి వన్ లో ఫిట్టర్ గా పనిచేస్తున్న కే ఎల్ ఎన్ వి ప్రసాద్ గారి మనుమడు చిరంజీవి అద్విత్ పుట్టినరోజును పురస్కరించుకొని నిరుపేదలకు సహాయం చేయాలన్న సదుద్దేశంతో సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో లద్నాపూర్ లోని నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను సోమవారం సాయంత్రం అందజేయడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమం ద్వారా కష్టకాలంలో ఉన్నవారికి ఆర్థిక భారం తగ్గుతుంది. ఇలాంటి పంపిణీ సామాజిక బాధ్యతను తెలియజేస్తుంది, సమాజంలో సహకార భావన పెంచుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు పాశం శ్రీనివాస్ రెడ్డి,వేరగోని సంతోష్,రాజశేఖర్ రెడ్డి, గంది శ్రీను,మండ సురేష్, శ్రీకాంత్ రావు,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో మొక్కలు నాటిన సభ్యులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 8 :** ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో అభయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను పంపిణీ చేసి ఆశ్రమ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్పర్సన్ కవిత ఆనంత రాములు వైస్ చైర్పర్సన్ రంగిశెట్టి వెంకన్న, ట్రస్ట్ ఆర్గనైజర్ గరిగంటి కుమార్ పాల్గొన్నారు ఆశ్రమ నిర్వాహకులైనటువంటి సీతారామ రెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు మా ఆశ్రమాన్ని పలుమార్లు సందర్శించి ఇక్కడ ఉన్నటువంటి పెద్దవారికి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందించారు ఇప్పుడు వారు పచ్చదనాన్ని పెంచే కృషిలో భాగంగా మా ఆశ్రమానికి వచ్చి 50 మొక్కలను పంపిణీ చేసి మొక్కలను వారునాటి మా ఆశ్రమ పెద్దవారితో మరియు మాతో కూడా మొక్కలు నాటించారు, ఆశ్రమ నిర్వాహకులు ట్రస్ట్ వారు చేస్తున్న సేవలను కొనియాడారు.


### తంగళ్ళపల్లి కేజీబీవీలో

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**-సీఈసీ విద్యార్థులకు పాఠాల బోధన**
**-తరగతి గదులు, కిచెన్ లో పరిశీలన**
**-ఆవరణ అంతా శుభ్రం చేయించాలని ఆదేశాలు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 08 :** తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, బోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.




## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## కరీంనగర్ డైరీ ద్వారా పాడి రైతుల జీవితాల్లో వెలుగులు

**మొదటి పేజీ తరువాయి...**శాలువా బొకేలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి,సహకారసంఘ చైర్మన్ బద్దం గోఫి, సహకారసంఘ వైస్ చైర్మన్ జిల్లల పవన్, భిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలాల దశరథ్ రెడ్డి ,నాయకులు నేమురి సత్యనారాయణ,కంఠం రమేష్, ఎలేటి చిన్న రెడ్డి, జాజల జగన్ రావు,సున్నం సత్యం, దోంతుల తుక్కరాం,భోనగిరి భుమేష్, దోమకొండ చిన్న రాజన్న,మాజీ వార్డు సభ్యులు శేఖర్ డైరి నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## శాలపల్లిలో ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ సెప్టెంబర్ 8 :** హుజురాబాద్ మండలం శాలపల్లిలో విద్యార్థులకు సేవలు అందించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయురాలు పప్పుల శారద ను సోమవారం ఘనంగా సన్మానించారు శాలపల్లి పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు వేముల రమేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు జడల సదాశివ, ప్రధాన కార్యదర్శి ముషం సత్యం, కోశాధికారి మెరుగు నగేష్, సహాయ కార్యదర్శి దుస శ్రీనివాస్, గుత్తికొండ అంజయ్య, ఎంపిటిసి తాజా మాజీ గద్దెల లలిత, ప్రాథమిక పాఠశాల చైర్మన్ మ్యాదద శ్రీలత, బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బింగి రాణి, ఎడ్ల రిషిత, కొడిగోటి రాణి, దేవోజు స్వరాజ్యం, కేతమండి అనిత, హుజురాబాద్ సొసైటీ సంఘం కోశాధికారి గుండేటి దేవయ్య తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేసారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన విద్యార్థులు




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (08) :** రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం కరాటే విద్యార్థులు పథకాలు సాధించారు.కరాటే విద్యార్థు లు రెవెన్యూ గార్డెన్ కరీంనగర్ జిల్లా లో ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్‌ఫూ బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆర్గనై జర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ఇబ్రహీంపట్నంకు చెందిన ఇద్దరు కరాటే విద్యార్థులు కటాస్ విభాగంలో ప్రథమ స్థానంలో సాయితేజ ,రిశ్వంత్‌లు బంగారు పథకాలు సాదించారు.అనంతరం టోర్నమెంట్ ప్రధాన జడ్జ్ రాజమల్లు మాస్టర్, ఆర్గనైజర్ శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేసారు. వివిధ జిల్లాల నుండి 400 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి జనార్ధన్ రెడ్డి,వాగ్దేవి డిగ్రీ కళాశాల చైర్మన్ కృష్ణ, డ్రాగన్ స్వార్డ్ కుంగ్‌ఫూ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు,టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ శ్రీనివాస్, ప్రభాకర్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు నవీన్, విశ్వ తేజ ,జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్,కరాటే విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలు

**-ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మదు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (08) :** ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సెప్టెంబర్ 5,డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు-2025 భాగంగా మండల పరిషత్ సమావేశ మందిరం, ఇబ్రహీంపట్నం వేదికగా మండల విద్యాధికారి అధ్యక్షతన మండల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు అని ఎంత టెక్నాలజీ వచ్చిన వారికి ప్రత్యామ్నాయం కారని చెప్పారు.గురువులు గౌరవింపబడిన చోటనే మంచి సమాజం నిర్మాణం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ నారాయణ , మండల తహశీల్దార్ బి ఎస్ ఎస్ వరప్రసాద్, ఎంపీడీవో మహమ్మద్ సలీం,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు రాజన్న ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11నుంచి రాజస్థాన్ జోధ్‌పూర్‌లో

# ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

**- జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు**

**- దేశవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులకు ఆహ్వానం**



**చురకలు విలేకరి,హుజురాబాద్, సెప్టెంబర్ 08 :** జర్నలిస్టుల ఉద్యమంలో 75 ఏళ్ళ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు ఈ నెల 11, 12, 13 తేదీలలో రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరుగుతాయని ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపురావు తెలిపారు. సూర్య నగరంగా ప్రసిద్దిగాంచిన జోధ్ పూర్ నగరంలో తొలిసారిగా జరుగుతున్న ఈ మూడు రోజుల జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరవు తారని సోమవారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. జోధ్ పూర్ లోని మహేశ్వరి భవన్ (ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు దివంగత డాక్టర్ కె.విక్రమ్ రావు స్మారక హాల్) లో 11వ తేదీన రాజస్థాన్ కళా బృందాల సాంస్కృతిక ప్రదర్శనల స్వాగతంతో ఈ సమావేశాలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రారంభ సమావేశాల్లో పలువురు కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా "డిజిటల్ యుగంలో జర్నలిజం-మారుతున్న పరిస్థితులు-సవాళ్ళు"అన్న అంశంతో పాటు, "బ్లాక్ మెయిలింగ్-ఎల్లో జర్నలిజం-తీవ్రమైన ఆందోళన", "జర్నలిస్టుల రక్షణ-మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వాల పాత్ర", "జర్నలిస్టుల విశ్వసనీయత-పత్రికల సామాజిక బాధ్యత" తదితర అంశాలపై ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ప్రసంగిస్తారన్నారు. రెండో రోజు మూడో రోజు జరిగే ప్రతినిధుల సమావేశాల్లో దేశం నలుమూలల నుంచి వచ్చే ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ, వర్కింగ్ కమిటీ సభ్యులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవు తారని, ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల సమస్యలపై నివేదికలు సమర్పిస్తారని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని, ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ స్కీం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, రద్దయిన రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ తదితర అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాంని తెలిపారు.ఈ జాతీయ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి 25 మంది ప్రతినిధులు ఈనెల 9న బయలుదేరి వెళుతున్నట్లు వారు తెలిపారు.

# కప్పారావుపేటలో సిసి రోడ్డు పనుల ప్రారంభం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 8 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పరావుపేట లో సోమవారం నూతన సీసీ రోడ్డు పనులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, గ్రామ శాఖ మ్యాకల అధ్యక్షుడు పోచయ్య,ధావుల శశి, మూగల జితేందర్, గుండాటి సందీప్ రెడ్డి, గంద్ర శ్రీకాంత్ రావు, ఆలయ ధర్మకర్త గుమ్ముల వెంకటేష్,, రేగుంట నర్సయ్య, పంచాయతీ కార్యదర్శివెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఫిజియోథెరపీ డే వేడుకలు




**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , సెప్టెంబర్ 08 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా ఫిజియోథెరపీ డే వేడుకలు జరుపుకున్నారు ,సత్యసాయి సేవా కేంద్రం వారి అద్వర్యంలో ప్రభుత్వా ఎరియా ఆసుపత్రిలో రోగులా అటెండర్లకు ఒకపూట మధ్యానం భోజనంకు అయ్యే ఖర్చును అందించి ఆహార పంపిణీ చేయడం జరిగింది, తరువత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు వొల్లాల అశోక్ కుమార్, ఇందూరి అనిల్ కుమార్,ఎండీ యాకూబ్,విజయ్ చరణ్ ,సతీష్ ,అజరుద్దీన్ , ప్రశాంత్ ,మల్లేష్ ,సురేష్,మహిళా ఫిజియోథెరపీ వైద్యులు శిరీష,లక్ష్మి,రమ్య, స్వప్న,మైమున తబస్సుమ్,మనీషా పాల్గున్నారు.

## కిషన్‌రావుపేట యుపిఎస్‌లో ఉపాధ్యాయ దినోత్సవం



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, సెప్టెంబర్ 8 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్స వాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయు రాలుగా ఎంపికైన జి మునీంద్ర ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. తమ పాఠశాల ఉపాధ్యాయురాలుకు ఉత్తమ అవార్డు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయు లునర్మలగంగన్నఅభినందించారు.సర్వేపల్లిరాధాకృష్ణచిత్రపటా నికి పూలమాలావేసి పాఠశాల సిబ్బంది నివాళు లార్పించారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యా యులను శాలువాలతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్యవతి ఉపాధ్యాయులు జి మునీంద్ర ,సిహెచ్ వనిత, శిరీష, జమున, భవాని, జై సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల షెడ్యూల్‌పై రాజకీయ పార్టీలతో సమావేశం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 8 :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశంతో స్థానిక ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ నియోజక వర్గాలు, ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల నిర్వహణ పై సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీఓ డి కృపాకర్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్ ల వారిగా ముసాయిదా ఓటర్ లిస్టులు, పోలింగ్ స్టేషన్స్ పై చర్చించారు. వెల్గటూర్ మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 22684కాగా, 11209 మంది పురుషులు, 11474 మంది మహిళా ఓటర్లు, అధర్స్ 1 ఉన్నారని ఎంపీడీఓ తెలిపారు.దీనితో 8 ఎంపీటీసీ నియోజకవర్గాలుగా విభజించి, 44 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఓటర్ లిస్ట్, తదితర వాటిపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా తెలుపాలని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని రాజకీయ పార్టీలను ఎంపీడీఓ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీ అధ్యక్షులు,ప్రధానకార్యదర్శులు లు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణే ధ్యేయం

**-నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజయ్య**



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజయ్య అన్నారు . సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ నీటి విద్యార్థులకు ఎంబీబీ ఎస్ సీట్లలో స్థానికత అంశం జి ఓ 33 అమలుపై ఉద్యమించి సాధించుకున్న నీట్ పేరెంట్స్ వైద్య విద్యార్థులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర స్థాయి అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియే షన్ రాష్ట్ర అధ్యక్షులుగా మల్లోజు సత్యనారాయణ చారి,ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి అంజయ్య,ప్రధాన కార్యదర్శి గా పొడి శెట్టి రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జాయింట్ సెక్రెటరీలుగా డి. రఘుపతి,రాజు,చీఫ్ అడ్వైజర్‌గా బీరెల్లి కమలాకర్ రావు, కోశాధికారిగా ఎం. శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా ఎస్. భాస్కర్ రావు, కే. రవి కుమార్, పి. సుజాత, కార్యవర్గ సభ్యులుగా గడ్డం స్వప్న, పబ్బం మానస, కే నరహరి, టి. రత్న ప్రసాద్, నరేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ వైద్య విద్యార్థుల స్థానికత కు సంబంధించిన జీవో 33 గత ఏడాది పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో 86 మంది తెలంగాణ స్థానికత కలిగిన విద్యార్థులు ఎంబిబిఎస్ లో సీట్లు కోల్పోయారని, ఈ ఏడాది కూడా మళ్లీ అదే విధంగా 459 మంది వైద్య సీట్లు కోల్పోవాల్సిన పరిస్థితి తలెత్తగా జీవో 33 ఖచ్చితంగా అమలు చేయాలని నీట్ పేరెంట్స్ అంతా కలిసి పలు ఉద్యమాలు చేపట్టి విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ స్థానికత సంబంధించి జీవో 33 అమలుపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని, అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అయితే తెలంగాణ నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అనేది తెలంగాణ స్థానికత అంశంపై పోరాడమే కాకుండా,భవిష్యత్తులో వైద్య కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చిన మనం స్పందించే విధంగా ఇదే అసోసియేషన్ ను కొనసాగించాలని నిర్ణయంతో రాష్ట్రస్థాయి నీట్ పేరెంట్ అసోసియేషన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ర్యాగింగ్ లాంటి వివిధ వైద్య విద్యార్థుల సమస్యలపై పోరాటం జరపడంతో పాటు వైద్య విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేస్తామని, మా విద్యార్థుల సమస్యలను ఇటు ఆందోళన కార్యక్రమాల ద్వారా కావచ్చు లేదా వినతి పత్రాలు ద్వారా కావచ్చు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి కమిటీతో పాటు ఉమ్మడి 10 జిల్లాల స్థాయిలో ఇన్చార్జిలో నియమించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో గ్రామాలు సస్యశ్యామలం

**-కిసాన్ కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతి రెడ్డి**



**చురకలు విలేఖరి,మల్లాపూర్ సెప్టెంబర్, 08 :** కాంగ్రెస్ పాలనలో గ్రామాలు సస్యశ్యామలం అవుతాయని కిసాన్ కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతి రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొత్త దామరాజ్ పల్లి,పాత దామరాజు పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరు కాగా భూమి పూజ చేశారు. అనంతరం ముస్తాపూర్ గ్రామంలో వంటశాల గది నిర్మానానికి ఐదు లక్షలు మంజూరు కాగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ కళ్ళలకన్న రాజ్యం కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్దం నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ మైదా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మామిడాల గంగాధర్, నిగా రవి, మాజీ సర్పంచ్ హనుమంతు, బద్దం సుధాకర్, గాజుల రాజారెడ్డి, రోడ్ల రాజారెడ్డి, కొత్తూరు గంగారెడ్డి, నారాయణరెడ్డి, రాఘవులు, మహిపాల్, రోడ్ల రవి, కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి

**-ఎల్లారెడ్డిపేట సి ఐ శ్రీనివాస్ గౌడ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 08 :** పాఠశాలలో విద్యతో పాటు క్రీడల పట్ల విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొనాలని,క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి అని ఎల్లారెడ్డిపేట సి ఐ బి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో మూడు రోజులు గా ఎస్ జి ఎఫ్ క్రీడలలో బాగంగా కబడ్డీ, కోకో,వాలీబాల్ క్రీడా పోటీలు జరిగాయి. ఈ క్రీడా పోటీలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మూడురోజులుగా నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథి,అతిథులుగా ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్,ఎంపీడీఓ సత్తయ్య,ఎంఈఓ గాలిపల్లి కృష్ణహరి,ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డిలు పాల్గొన్నారు. వీరితో పాటువివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలలో కరస్పాండెంట్లు పాల్గొనీ క్రీడా పోటీల్లోప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులుగా మెమెంటో లు అందజేశారు. క్రీడల్లో ఉత్తమంగా నిలిచిన క్రీడాకారులను జిల్లాస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి గాలి పెల్లి కృష్ణ హరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాస్, అక్బర్ ,సునంద,దివ్య ,ప్రధానోపాధ్యాయులు మనోహర చారి, మధుమాలతి ,మురలీధర్,కుమారస్వామి ,చంద్రశేఖర్, వెంకటరమణ తదితరులుపాల్గొన్నారు.



## గల్లంతైన శ్రీకర్ మృతదేహం లభ్యం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 8 :** మెట్‌పల్లి మండలంలోని పెద్దపూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ కాటిపల్లి రాధ శ్రీనివాస్ రెడ్డి కుమారుడు శ్రీకర్ (28) ఇటీవలే వినాయక చవితి రోజున ఎస్ఆర్ఎస్పీ కాలువలో ట్రాక్టర్ బోల్తా పడి గల్లంతైన విషయం తెలిసిందే శ్రీకర్ ఆచూకీ కోసం పోలీసులు అధికారులు గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం 13రోజులకు తాటిపల్లి శివారులో గల ఎస్ఆర్ఎస్పి కాలువలో శ్రీకర్ మృతుదేహం లభ్యంమైంది. దీంతో ఒక్కసారిగా శ్రీకర్ కుటుంబంలో గ్రామాల్లో కన్నీటి రోదనలు మిన్నంటాయి.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,సెప్టెంబర్ 8 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపికైన వివిధ పాఠశాలలకు చెందిన 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సోమవారం మండల విద్య వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో శాలువాల తో సన్మానించి, అవార్డు పత్రాలను అందజేశా రు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇటీవల ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన మండల తహశీల్దార్, శేఖర్ తోపాటు,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా రవీందర్ రెడ్డి



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 8 :** రాయికల్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఏనుగు రవీందర్ రెడ్డి ఎన్నికైనట్లు బిజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు సోమవారం ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి రవీందర్ కు నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు ఆకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి , జగిత్యాల, సెప్టెంబర్ 8 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ లబ్దిదారులకు అందజేశారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనార్టీశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వేముల సుభాష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, పోచమ్మ కమిటి చైర్మెన్ మసర్తి నర్సయ్య, దసర్తి పోసన్న, నగునూరి వెంకన్న నక్క శంకర్ , ఆది జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఏడ్చిన రాజ్యం..ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడవు...

**-బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ సెప్టెంబర్ 8 :** రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడవని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి,ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు.యూరియా పై రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, సన్న రకం వరి ధాన్యం పండించిన రైతులకు బోనస్ డబ్బులు చెల్లించడం లేదని ధ్వజమెత్తారు.ఎన్నికల హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దొడ్డు రకం ధాన్యం దిగుబడి కన్న సన్న రకం వరి ధాన్యం తక్కువ దిగుబడి వచ్చినా క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించ లేదని అన్నారు.ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేకపోవడంతోనే యూరియా సరఫరా చేయడంలో విఫలమైందన్నారు.యూరియా కొరత తీర్చడంతో పాటు తక్షణమే సన్నరకం వరి ధాన్యానికి సంబంధించిన బోనస్ డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని అయన డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో ఏనాడూ ఎరువుల కొరత లేదని ఆయన గుర్తు చేశారు. వెంటనే రైతాంగానికి బకాయి పడ్డ బోనస్ డబ్బులు చెల్లించనట్లయితే రైతులకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలతో పాటు నిరాహార దీక్షలు చేపడతామని బండ శ్రీనివాస్ హెచ్చరించారు.

# వాలీబాల్ విజేతగా జడ్పీహెచ్ఎస్ పెద్ద పాపయ్యపల్లి బాలికల జట్టు

**-విజేత జట్టుకు ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనురాధ,ఉపాధ్యాయుల అభినందన**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 8 :** ఈనెల 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు హుజురాబాద్ గవర్నమెంట్ హై స్కూల్ క్రీడా మైదనంలో జరిగిన 69వ ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలలో జడ్పీహెచ్ఎస్ పెద్ద పాపాయ్య పల్లి పాఠశాల అండర్ 17 లో బాలికలు వాలీబాల్ లో విశేష ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు.గెలుపొందిన పాఠశాల వాలీబాల్ క్రీడాకారిణిలను ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనురాధ, ఉపాధ్యాయ బృందం సోమవారం అభినందించారు.

# నగరంలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**-బొంబాయి స్కూల్ నుంచి శాంతి ర్యాలీ మొదలై కరీముల్లా షా దర్గా వద్ద ముగింపు**

**-భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్ సెప్టెంబర్ 07 :** మహ్మద్ ప్రవక్త జన్మించి సుమారు 1500 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,మహమ్మద్ ప్రవక్త జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను,మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఖాలీదే గుల్షన్ బొంబాయి స్కూల్లో ఆసారే ముబారక్ దర్శనం అనం తరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.హుస్సేనీపుర బొంబాయి స్కూల్ నుంచి ఉదయం 10గంటలకు మొదలై నాకా చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా,డిఎఫ్ఎ చౌరస్తా, గీతా భవన్ చౌరస్తా బస్టాండ్,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురు నుంచి తెలంగాణ అమర వీరుల స్థూపం మీదుగా రాజీవ్ చౌక్ కరీముల్లాషాదర్గా వద్ద సాయంత్రం ముగిసింది. మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఫరీదా బాబా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి సరేందర్‌రెడ్డిలు మాట్లాడారు .తెలంగాణ రాష్ట్రంలో హిందూ ముస్లింల ఐక్యతను చాటుతూ గంగా జమున తెహజీబ్‌లను కాపాడటం లో ఎప్పుడూ ముందుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటా యని చెప్పారు. మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమని,ఆమహనీయుడు చూపిన బాటలో నడిచి ప్రతి ఒక్కరూ జీవితాన్ని పునీతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్,మౌలానా నదీమ్,కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్,బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ అక్బర్ హుస్సేన్,షేఖ్ యూసుఫ్,మాజీ కార్పొరేటర్ ఆరిఫ్,బీఆర్ఎస్ నేత జమీలోద్దీన్, సుప్రీం జావిద్, ఆఫ్జల్, రజాక్, అబ్బాస్ షమీ పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా నగరంలో ముస్లింలు ర్యాలీ తీయగా సీపీ గౌష్ ఆలం ర్యాలీ సరళిని పరిశీలించారు. నగర ఏసీపి నూనెటి వెంకటస్వామి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించారు.. సంవత్సరం ర్యాలీలో డీవోలు, బైక్ ర్యాలీలు లేకపోవడం, వీటిని నియంత్రించిన నిర్వాహకులైన మర్కజి మిలాద్ కమిటీ కరీంనగర్ బాధ్యులను, కృషి చేసి, ప్రత్యేక చొరవ తీసుకోవడం పట్ల పోలీసులు అభినందించారు.

# ఓటర్ ముసాయిదాపై సమావేశం



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 08 :** వీణవంక మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడివో శ్రీధర్ ఆధ్వర్యంలో ఓటర్ ముసాయిదా పై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలకు 42 వేల 981 ఓటర్లు గాను పురుషులు ఓటర్లు20954, మహిళా ఓటర్లు 22026, ఒకరు అదర్స్ ఉన్నాయి. ఓట్లపై అభ్యంతరాలు ఉంటే సర్చ్ చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫిజియోథెరపీ డే



**-సూపరింటెండెంట్ డా శ్రీధర్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 8 :** ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా పెద్దపల్లి జిల్లా హాస్పిటల్ లో డిసిహెచ్ఎస్ అండ్ డీఎంహెచ్వో ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫిజియోథెరపీ ఉపయోగాలు మరియు దాని ప్రాముఖ్యతని వివరించడం జరింగింది.ఈ సందర్భంగా ఫిజియోథెరపీస్టులు డా. శ్రావణి, డా. మౌనిక మరియు డా. అయేషా సిద్ధికి లను సన్మానించడం జరిగింది.గత సంవత్సర కాలం గా ఫిజియోథెరపీ సేవలు గణనీయంగా పెరిగాయి.కలెక్టర్ మరియు ఎంఎల్ఏ విజయరమన రావు ప్రత్యేక చొరవ మరియు పర్యేక్షణ వల్ల ఆధునిక పరికరాలు అందుబాటులో కి వచ్చాయి.గతంలో నెలకి 200 పేషంట్స్ కి సేవల అందించే హాస్పిటల్ ఇప్పుడు నెలకి 600 కి పెరిగాయి.కాబట్టి ప్రజలు ఈ ఆధునిక పరికరాలు మరియు సేవలు వినియోగించు కోగలరని సూపరింటెండెంట్ డా శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.

# వెలిచాలపై ఈగ వాలినా తేనెటీగలమవుతాం

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి దళిత సంఘాల నేతల హెచ్చరిక**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 8 :** మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కొంతమంది ట్రాప్ లో పడిపోయి వాస్తవాలను నమ్మడం లేదనీ, ఇకనైనా వాస్తవాలను గమనించాలని వారు సూచించారు. కొంతమంది చెంచా గాళ్ల చెప్పుడు మాటలు విని కవ్వంపల్లి సత్యనారాయణ మోసపోవద్దనీ,అసలు విషయాలు తెలుసుకొని మసులుకోవాలని సూచించారు.రాజేందర్‌రావుపై కొంతమంది విషయం చిమ్ముతూ పోస్టులు పెడుతున్నారని ప్రజలంతా వారిని గమనిస్తున్నారని ఎవరేమిటో ప్రజలకు తెలుసు అని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు.రాజకీయంగా లబ్ది పొందేందుకే ఫ్లెక్సీ పేరిట నాటక మాడుతూ లేనిపోని డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు.దళితులను ఎవరికించపరచలేదని అలా మాట్లాడడం తగదని ఎక్కడా దళితులకు అన్యాయం జరిగినా తాము ముందుండి పోరాడుతామని దళిత సంఘాల నాయకులు స్పష్టం చేశారు. కొంత మంది ఫ్లెక్సీ విషయంలో ఫోటోలు ఏర్పాటు చేయలేదని సమావేశాలు నిర్వహిస్తూ రెచ్చగొడుతున్నారని వారి రెచ్చగొట్టే మాటలకు దళిత సోదరులు రెచ్చిపోవద్దని వాస్తవాలు గమనించుకొని ముందుకెళ్లాలని దళిత సంఘాల నాయకులు సూచించారు.ఇప్పటికైనా ఫ్లెక్సీ అంశానికి సంబంధించిన విషయంపై ఫుల్ స్టాప్ పెట్టాలనీ, ఇక ఎవరైనా సోషల్ మీడియాలో పత్రికల్లో పిచ్చిపిచ్చిగా రాజేందర్రావ పై విమర్శలు చేస్తే మాత్రం సహించబోమని వారు హెచ్చరించారు.తర్వాత జరిగే పరిణామాలకు వారే బాధ్యులు అవుతారని స్పష్టం చేశారు. అవసరమైతే దాడులకు దిగేందుకు వెనుకాడమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో రాజేందర్రావును కించపరిచినట్టు పోస్టులు పెట్టిన వారిపై పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని దళిత సంఘాల నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశం లో దళిత సంఘాల నాయకులు, మాజీ కార్పొరేటర్లు అర్ష మల్లేశం, సుద్దాల లక్ష్మణ్, లింగంపల్లి శ్రీనివాస్, గంట శ్రీనివాస్, సముద్రాల అజయ్ తాండ్ర శంకర్ బాబు, సరిల్ల ప్రసాద్, కళ్లేపల్లి బాలరాజు, గోస్కి శంకర్, గండి రాజేశ్వర్, సరిల్ల రతన్ రాజు, కొలిపాక కనకరాజు, లింగంపల్లి శేఖర్, కాసారపు కిరణ్ కుమార్, గండి గణేష్, గసికంటి కుమార్ మైసని మనోహర్ రమేష్, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసులను ఘనంగా సన్మానించిన ముస్లిం కమిటీ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 08 :** ఎల్లారెడ్డిపేట మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా,వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాపాడి హిందూ సోదరులందరికీ అన్ని సౌకర్యాలు కల్పించిన సీఐ శ్రీనివాస్,ఎస్సై రాహుల్ రెడ్డి, ఏఎస్ఐ ఖాజా మజార్ హుస్సేన్ కు ముస్లిం కమిటీ సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముస్లిం కమిటీ ప్రతినిధి ఆర్ఎంపి వైద్యులు హైమద్ మాట్లాడుతూ పోలీసులు 24 గంటలు ప్రజాసేవకు మండలంలోఅన్ని గ్రామాలలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ మేమున్నామని ప్రజలకు భరోసా కల్పిస్తున్న సిఐ శ్రీనివాస్, ఎస్సై రాహుల్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అదేవిధంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విశేష సేవలు అందించి ప్రజల మన్ననలను పొంది ఏఎస్ఐ గా ప్రమోషన్ పొంది మళ్లీ ఇదే పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించినందున ఖాజా మజర్ హుస్సేన్ కు వారు శుభాకాంక్షలు తెలుపుతూ సీఐ, ఎస్సైలకు భగవద్గీత, ఏఎస్ఐ కి ఖురాన్ ను అందజేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైమద్ తో పాటు ముస్లిం సంఘ నాయకులు మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ చాంద్ పాషా, సయ్యద్ లాల్ మొహమ్మద్, జహంగీర్, లారీ అహ్మద్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్‌డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ**

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 08 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్.బి.గితే తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి



**-దరఖాస్తులు తీసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-154 దరఖాస్తులు**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పెట సెప్టెంబర్ 08 :** ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి,త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.మొత్తం దరఖాస్తులు 154 వచ్చాయి.రెవెన్యూ శాఖకు సంబంధించి 49, డీఆర్డీఓకు 32, గృహ నిర్మాణశాఖకు 14,జిల్లా విద్యాధికారి కార్యాలయం 13,జిల్లా పంచాయతీ కార్యాలయానికి 11, ఉపాధి కల్పన శాఖకు 7, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి ఐదు, ఎస్డీసీ, డీసీఎస్ఓకు మూడు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్పీ ఆఫీస్,ఈఓ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎస్సీ కార్పొరేషన్, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా వ్యవసాయ అధికారి, ఏడీ మైన్స్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ,జిల్లా వైద్యాధికారి, నీటి పారుదలశాఖఅధికారి,ఈఈ పీఆర్, డీఐఈఓ,ఎల్డీఎం,మార్కెటింగ్ శాఖకు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్,డీఆర్డీఓ శేషాద్రి జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# భూనిర్వాస్తులకు ఉద్యోగాలు ఇయ్యాలి ఎటిపిసి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 8 :** పెద్దపల్లి రామగుండం 56 సంవత్సరాల కింద ఎన్‌టిపిసి పవర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వాళ్లకు ఇంకా కొన్ని ఉద్యోగాలు పెండింగ్ ఉన్నాయి ఆ ఉద్యోగాల కొరకు భూమి నిర్వాసితులు నాన్న తిప్పలు పడుతున్న ఎన్టిపిసి యజమాన్యం మొండి వైఖరి చేస్తుంది ఎన్ టి పి సి ప్రాజెక్టు కింద 17 గ్రామాల నుండి పదివేల 500 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని అప్పుడు అగ్రిమెంట్ ప్రకారము ల్యాండ్ సర్టిఫికెట్ ఉన్న ప్రతి ఒక్కరికి మా ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన లకు ఇంటికో ఉపాధి అండ్ ఉద్యోగం ఇస్తానని 17 గ్రామాల రెవెన్యూ అధికారుల ప్రకారం భూమిని కోల్పోయిన లకు భూనిర్వాసుల కింద ఉద్యోగం చేయాలని సర్టిఫికెట్లు కూడా ఇచ్చినారు అప్పటి నుండి ఇప్పటివరకు ఇంకా కొన్ని ఉద్యోగాలు ఇవ్వాలి కానీ భూ నిర్వాసితులను నాలుగు దశాబ్దాల నుండి ఇప్పటివరకు ఇవ్వడం లేదు ఎన్టీపీసీ సంబంధించిన అధికారులు మా దగ్గర ఉద్యోగాలు లేవని తేల్చి చెప్పేస్తున్నారు భూనిర్వాస్తులు సాయి శక్తుల ఎంపీ ద్వారా ఎమ్మెల్యే ద్వారా కలెక్టర్ల ద్వారా ఎన్నో మెమోరీలు ఇచ్చుకుంటూ మా పరిస్థితులు దీనంగా ఉన్నాయని మాకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రాధేయపడుతున్నారు కానీ ఎక్కడ కూడా భూ నిర్వాసితులు న్యాయం జరగడంలేదు అని సోమవారం రోజు పెద్దపల్లి కలెక్టర్ వినిత పత్రం ఇచ్చి. రామగుండం ఎమ్మెల్యే భూములు కోల్పోయిన వాళ్లకు ఉద్యోగాలు గురించి. లెటర్ ప్యాడ్ ద్వారా కలెక్టర్ రాసినాడు న్యాయం చేయమనిఇవ్వాలని కలెక్టర్ సోమవారం భూ నిర్వాసితుల సంఘం కలిసి.అధ్యక్షులు బయ్యపు ప్రభంజన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి. అజుముద్దీన్. సభ్యులు.కె.రవీందర్. సమ్మయ్య. రాజయ్య.డి రాజేష్.40 సంవత్సరాల పరిస్థితిని వివరించి.దీన పరిస్థితిలో ఉన్నామని చెప్పి చెప్పినారు.కలెక్టర్ నేను ఎన్టిపిసి అధికారులతో మాట్లాడు తాను నాతోటి అయిన సాయం చేస్తాను అని భూనిర్వతల సంఘం వివరించారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**-వీణవంక ఎంఈఓ శోభారాణి**



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 08 :** వీణవంక జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ గ్రౌండ్ ఆవరణలో సోమవారం మండల స్థాయి ఎస్ జి ఎఫ్ అటల పోటీలను ఎంఈఓ శోభారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగాఎంఈఓ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఈ మండల స్థాయి పోటీలో నిర్వహించడం జరుగుతుంది. మండల స్థాయిలో మంచి క్రీడా ప్రదర్శన చేసిన వారిని జిల్లా స్థాయికి సెలెక్ట్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. గెలుపు ఓటములు సహజమని తెలియజేశారు. అన్ని పాఠశాల పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మండలస్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 08 :** వీణవంక మండల కేంద్రంలోనీ తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం గతంలో మాదిరిగానే అన్ని శాఖల అధికారులు పాల్గొని బాధితుల నుండి సమస్యలపై దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సోమవారం ప్రజావాణి వాళ్ళ దరఖాస్తు రాగా డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్ దరఖాస్తు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి గ్రానైట్ విరాళం

**-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 08 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల్ పోతిరెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయానికి 620 ఫిట్లు గ్రానైట్ విరాళం ఇవ్వడం జరిగింది ఇదివరకే దేవాలయానికి బోరు కూడా వేయించడం జరిగింది పోతిరెడ్డి పల్లె బిజెపి నాయకులు అడగగానే ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షులు కిషన్ వినోద్ చాట్ల తిరుపతి కిషోర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 8 :** పెద్దపల్లి జిల్లా కేంద్రం లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు-2025 లలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్-పోర్ట్ హై స్కూల్ మరియు సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డిని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ,జిల్లా విద్యాధికారి మాధవి శాలువాతో సత్కరించి, మెమెంటో అందించారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా శ్రీ చందుపట్ల తిరుపతి రెడ్డి ఎన్నిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ కృషి చేయాలి

**-బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి**

**-మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి**



**చురకలు విలేకరి,జగిత్యాల, సెప్టెంబర్ 8 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా జిల్లా మహిళా కాంగ్రెస్ క్యాడర్ కృషి చేయాలని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ బాధ్యులు, సభ్యులకు పిలుపునిచ్చారు. మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్క లంబ, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశంను జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశం కు తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ హాజరై జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల పురోగభివృద్ధి, మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం చేపట్టాలసిన చర్యలు, రానున్న ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ పోషించాల్సిన పాత్ర పై సభ్యులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చెయ్యాలని, ఆ దిశగా కార్యాచరణ చేపట్టాలని జిల్లా, మండలం, పట్టణ బాధ్యులకు సూచించారు. ఎన్నిక ఏది వచ్చిన కాంగ్రెస్ జెండా ఎగిరేలా మహిళా కాంగ్రెస్ కృషి చెయ్యాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పల్లె పల్లెనా కాంగ్రెస్ జెండా ఎగురవేసే విధంగా, అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ పనిచెయ్యాలన్నారు. మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళకు ఒక వరం అని, త్వరలోనే చేయూత కార్యక్రమం అమలు చేసి పెన్షన్ దారులకు ఊరట కలిగించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. స్వయం సహాయక బృందలకు ఆర్టీసీలో భాగస్వామ్యం కల్పించేలా బస్సులను కొనుగోలు చేసీ ఆర్థిక ప్రగతికీ బాటలు వెయ్యడంతో పాటుగా, రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టి అమలు చేస్తున్న పథకాలతో ఇతర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ, మాజీ కౌన్సిలర్ లు అనుమల్ల జయశ్రీ, పద్మ సింగరావు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిప్పరి అనిత, జిల్లా మహిళా కాంగ్రెస్ బాధ్యులు అల్లాల సరిత, చిట్ల లత, రూప, ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షురాలు మంజుల,మాజీ కౌన్సిలర్ రేణుక తో పాటు జిల్లాలోని అయా పట్టణ,మండల భాద్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దేది గురువులే

**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 8 :** విద్యార్థులను సమాజం లో ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దేది గురువులేనని తహసిల్దార్ నాగర్జున అన్నారు. సోమవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ బాలుర పాఠశాలలో రాయికల్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాయికల్ మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన ఉపాధ్యాయులు దొంతి సతీష్,ఆడెపు సుజాత,సురేందర్,నరేష్‌లను, మండలం లో 240 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేయగా వివిధ కేటగిరీలకు చెందిన 22 మంది సీనియర్ ఉపాధ్యాయులను ప్రభుత్వం అందించిన ప్రశంస పత్రంతో పాటు సాలువాతో ఘనంగా సన్మానించారు.భారతరత్న అవార్డు గ్రహీత,మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించే పాఠాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తాయన్నారు. తల్లిదండ్రుల కన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతోనే విద్యార్థులు భవిష్యత్తులో సరైన మార్గాన్ని ఎంచుకుంటారన్నారు. ఉపాధ్యాయులు గ్రామంలోని బాలబాలికలకు విద్య అందించేందుకు



విశేషంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, భోగ రమేష్, రమణి ఉపాధ్యాయ సంఘ నాయకులు అంతడుపుల గంగారాజం,రజనీకాంత్, రాజ్ కిషోర్, లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**-ఎంఈఓ శోభారాణి**

**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 08 :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వీణవంక మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి శోభారాణి చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు.వీరిని శాలువాతో మెమెంటో తో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు వారు చేసిన సేవలకు గుర్తించి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న 26 మంది ఉపాధ్యాయులను గుర్తించి వారికి అవార్డులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అన్ని వృత్తుల్లో కన్నా ఉపాధ్యాయ వృత్తి గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 8 :** కరీంనగర్ నగరం లోని దీపిక హాస్పిటల్ లో జరిగినటువంటి సంఘటనపై నేడు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నగరంలోని దీపిక హాస్పిటల్ లో జ్వరంతో వచ్చిన మహిళా పై అఘాయిత్యం కు పాల్పడ్డ వ్యక్తి పై మరియు హాస్పిటల్ ను సీజ్ చేసి హాస్పటల్ యజమాన్యంపై మరియు డాక్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుగులోతు రాజు నాయక్ గుగులోతు తిరుపతి నాయక్ బదవత్ భాస్కర్ నాయక్ గుగులోతు లక్పతి నాయక్.... లావుడియా రాజన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో విద్యార్థుల భారీ ర్యాలీ



**చురకలు విలేకరి, కోరుట్ల,సెప్టెంబర్ 8 :** కోరుట్ల పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు విడుదల చేయకపోవడం అన్యాయమని, ప్రభుత్వం ఫీజులు ఇవ్వకపోతే కళాశాలలు ఎలా నడుస్తాయని ప్రశ్నించారు.దాదాపు సంవత్సరం రోజులుగా విద్యార్థులు ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు రాయడం, సచివాలయం వద్ద యాజమాన్యంతో కలిసి వినతిపత్రాలు సమర్పించడం జరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ కళాశాల కరెస్పాండెంట్ పోతనీ నవీన్ కుమార్, కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 8 :** మెట్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయములో డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ ఓటర్ జాబితాల వివరాలపై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీల అద్యక్షులు ఉపాధ్యక్షులు నాయకులతో కలిసి సోమవారం ఎంపిడివో ఎ.మహేశ్వర్ రెడ్డి ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ మేరకు మండలంలో ఒక జెడ్పిటీసి మరియు14 మండల ప్రాదేశిక నియోజక వర్గాలు,ఒక్కో ఎంపిటీసి పరిధిలోని గ్రామ పంచాయతీల కేటాయింపుని మరియు డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ వివరాల్ని ఆయా గ్రామ పంచాయతీలా నోటిస్ బోర్డులపై పెట్టినట్లు వివిధ పార్టీల వారికి తెలిపారు.ఏమైనా అభ్యంతరాలు,మార్పులు, చేర్పులు ఉంటే తమ తెలియజేయాలని సూచించారు.మండల పరిధిలో 23 గ్రామ పంచాయతీలకి 75 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా 14ఎంపిటీసి స్థానాలకి కలిపి మొత్తం 36,866 ఓటర్లు ఉండగా అత్యధికంగా జగ్గాసాగర్ ఎంపిటీసి స్థానంలో 3342 ఓటర్లు ఉండగా అత్యల్పంగా పెద్దాపూర్ లో1434 ఓటర్లు ఉన్నట్లు మండల అధికారులు తెలిపారు.వెల్లుల్ల మరియు బండలింగపూర్ గ్రామాల్లో రెండేసి ప్రాదేశిక నియోజక వర్గాలు ఉన్నాయి.

## ప్రశాంతంగా వినాయక నిమజ్జన ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసాయని జగిత్యాల టౌన్ ఇన్స్ పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన ఉత్సవాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పీ రఘుచందర్ ఆదేశాల మేరకు పటిష్ట బందోబస్తు చేపట్టామన్నారు. జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతం జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిందితుడికి ఏడాది జైలుశిక్ష, జరిమానా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 8 :** జగిత్యాల జిల్లా బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలోని యశ్వంత్ రావు పేట గ్రామానికి చెందిన నక్క పరమేశ్వర్ అనే వ్యక్తిపై 2021 ఆగస్టు 17న ఇటుకతో తలపై దాడి చేశాడు. బాధితుడు నక్క పరమేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడైన నరేష్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. కేసును విచారించిన న్యాయమూర్తి యేగి జానకి నేరం రుజువు కావడంతో నిందితుడు నరేష్కు ఏడాది జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెలువరించారు.

# మాలలను అణిచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 08 :** జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి ఉన్నందున ముందస్తుగా మాలలకు పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని జాతీయ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు అన్నారు. వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ భాగంగా ప్రభుత్వం ఖరారు చేసిన రోస్టర్ పాయింట్లలో మాలలకు, వాటి అనుబంధ కులాలకు అన్యాయం జరుగుతుందని.జీవో 99ను సవరించి రోస్టర్ పాయింట్ 22 నుండి16 తగించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు అన్యాయం చేసిందని, రోస్టర్



విధానాన్ని సవరించకుంటే రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణ పాఠం చెప్తామని,మాలలను అన్ని రకాలుగా అణచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.అరెస్ట్ చేసినవారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక అంజనేయులు,నియోజకవర్గ ఇన్చార్జి లింగం కుమార్,తిమ్మాపూర్ మండల అధ్యక్షులు ఎలుక రాజు, గూడ కమలాకర్, కర్ర మణికంఠ,దొంత కనుకయ్య, తదితరులను అరెస్ట్ చేశారు.అరెస్ట్ చేసిన వారికి మద్దతుగా సిపిఐ రాష్ట్ర నాయకులు మర్రి వెంకటస్వామి సంఘీభావం తెలిపారు జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ ఆధ్వర్యంలో GO No 99ను సవరించి మాలలకు న్యాయం చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గారు అందుబాటులో లేకపోవడంతో తన సహాయకుడు గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. రాష్ట్ర నాయకులు దామర సత్యం, మామిడి అనిల్ కుమార్, బాబు కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాలిక శస్త్ర చికిత్సకు కలెక్టర్ ఆర్థిక సహాయం

**-రూ. 74,938 చెక్కు అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**-కృతజ్ఞతలు తెలిపిన బాలిక కుటుంబ సభ్యులు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 08 :** ఓ బాలిక శస్త్ర చికిత్సకు కలెక్టర్ ఆర్థిక సాయం అందజేశారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి భాగ్య కూతురు వెన్నెముకకు సంబంధించిన సమస్యతో బాధపడు తున్నది. వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను ఆ కుటుంబ సభ్యులు కలిసి విన్నవించారు.దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ఆ బాలిక వెన్నెముక శస్త్ర చికిత్స కోసం రూ. 74,938 ఆర్థిక సహాయం చెక్కును మిడిదొడ్డి భాగ్యకు సోమవారం అందజేశారు. తమ కూతురు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ కు మిడిదొడ్డి భాగ్య-మల్లేష్, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మన నేత్రాలకు మరో జన్మ..!

**- ఒకరి నేత్రాలు.. ఇద్దరు అంధులకు వెలుగులు**

**- సిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ నరేందర్**

**- నేత్రదాన పక్షోత్సవాల ముగింపులో మెడికోలకు అవగాహన**

**- సదాశయ ఫౌండేషన్ సేవలను కొనియాడిన ప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 8 :** మరణించినా.. మన నేత్రాలకు మరో జన్మను పొందే అవకాశం ఉంటుందని, నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్ అన్నారు.నేత్రదానం పక్షోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని సోమవారం సిమ్స్ మెడికల్ కాలేజీలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ...నేత్రదాన మహాయజ్ఞం లో ప్రతి ఒక్కరూ స్వతహాగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేత్రదానాన్ని గొప్ప దానంగా అభివర్ణించిన వైస్ ప్రిన్సిపాల్.. సొసైటీకి మనమిచ్చే అత్యున్నత కానుకల్లో నేత్రదానం ఒకటన్నారు. నేత్రదానం చేసేవారి సంఖ్య చాలా తక్కువగా ఉందని,ఇప్పుడిప్పుడే ప్రజల్లో అవగాహన పెరుగుతోందని తెలిపారు.నేత్ర అవయవ శరీర దానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సదాశయం ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించారు.మెడికల్ స్టూడెంట్స్ నేత్రదానం ఆవశ్యకతపై అవగాహన పొందాలని సూచించారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారానే మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం పలు పార్థివ దేహాలను దానం చేయించారని కొనియాడారు. జీజీహెచ్ ఆర్ఎంఓ దండే రాజు, అప్తమాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపీకృష్ణ, మైక్రోబయాలజీ హెచ్ఓడీ డాక్టర్ ఓబులేష్ మాట్లాడుతూ...నేత్రదానంకు ముందుకు వచ్చే వారితోపాటు మరణించిన వారి నేత్రాలను విషాదంలో కూడా దానం చేసిన కుటుంబాల త్యాగం గొప్పదని కొనియాడారు.తన మరణానంతరం కూడా నేత్రదానం చేస్తానని అప్తమాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపీకృష్ణ ఎప్పటికప్పుడు వేదికపై ప్రకటించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి,ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు మాట్లాడుతూ... 2008 నుంచి ఇప్పటి వరకు సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషికి ప్రజల్లో చాలా అవగాహన వచ్చిందన్నారు.ఇప్పటివరకు మరణించిన సుమారు 1,535 మంది నేత్ర దానం,90 మంది అవయవ దానం,152 మంది శరీర దానాలు చేసినట్లు వివరించారు. పక్క రాష్ట్రాలు అవయవ దానాలపై అందిస్తున్న కృషి తరహాలోనే, తెలంగాణ ప్రభుత్వం కూడా స్పందించి అవయవ దానాలు చేసిన కుటుంబాలను గౌరవించి, అవయవ దాతకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా మరణించిన వారి కార్నియాలను సేకరించే విధానం, కార్నియాలను నిల్వ చేసే పద్ధతిపై ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా టెక్నీషియన్ ప్రదీప్ నాయక్‌ను సన్మానించారు.మెడికోలకు కరపత్రాలను, డోనర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు మిట్ట సత్యం, మిట్టపల్లి కాంతారావు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు గైడెన్స్ జనాభా లెక్కల

# ప్రకారం వర్గీకరణ జరగాలి



**-సిరిసిల్ల నియోజకవర్గం జాతీయ మాల మహానాడు ఇంచార్జ్ ఎడ్ల రాజకుమార్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 08 :** సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం జనాభా లెక్కల ప్రకారం శాస్త్రీయంగా ఆధారాలతో వర్గీకరణ జరగాలని సిరిసిల్ల నియోజకవర్గం జాతీయ మాల మహానాడు ఇంచార్జ్ ఎడ్ల రాజకుమార్ పేర్కొన్నారు.జీవో 99 రోస్టర్ పాయింట్ విధానం వల్ల ఎస్సీ గ్రూప్ మూడులోని మాల దాని అనుబంధ 26 కులాలకు జరుగుతున్న అన్యాయం గురించి సిరిసిల్ల శాసన సభ్యులు కేటీఆర్‌కు సిరిసిల్ల క్యాంపు ఆఫీసులో సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి ఎడ్ల రాజకుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాలుక సత్యం రాష్ట్ర కార్యదర్శి రొడ్డ రామచంద్రం నాయకులు సిరిగిరి మురళి పందుగ శేఖర్ సిరిగిరి రమేష్,మేకల కమలాకర్‌లు పిపి గన్ రాజు ద్వారా సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి ఎడ్ల రాజకుమార్ మాట్లాడుతూ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్టు ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టి మమ్ముల్ని ఎస్సీ కేటగిరి మూడులో 26 కులాలుగా పొందపరిచారు.ఇంకా పక్షంగా వర్గీకరణ చేయడం జరిగిందన్నారు,ఈ ఆశాస్త్రీయమైన వర్గీకరణ వలన మాలలు తీవ్రంగా నష్టపోయారన్నారు.ముల్లే నక్కపై తాటిపండు పడినట్లు ఏప్రిల్ 14 2025న గౌరవ ముఖ్యమంత్రివంత్ రెడ్డి జీవో నెంబర్ 99 ద్వారా ఎస్సీలలో రోస్టర్ విధాన ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఇంజనీరింగ్ మెడికల్ పిహెచ్డి ఇతర సీట్లలో మాలలకు అన్యాయమే జరిగిందన్నారు.ఇటీవల ప్రకటించిన డెంటల్ అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాలలో ఎస్సీలకు 10 ఉద్యోగాలు ఉంటే 15%లో ఉన్న ఎస్సీ గ్రూప్ త్రీ కి మూడు ఉద్యోగాలు రావాల్సి ఉండగా ఒక రోస్టర్ ద్వారా ఒక ఉద్యోగం మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు అదేవిధంగా శాతవాహన యూనివర్సిటీ పార్ట్ టైం టీచింగ్ కు సంబంధించి 35 పోస్టులు కేటాయిస్తే ఒక్క పోస్టు కూడా రాలేదన్నారు. భవిష్యత్తులో ఈ కుట్రపూరిత జీవో 99 ద్వారా విద్య ఉద్యోగాలు మాల మరియు దాని అనుబంధ కులాలకు తీవ్ర అన్యాయమే జరుగుతుందన్నారు, ఇట్టి విషయమై తమరి ద్వారా జీవో నెంబర్ 99 ని సవరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి గ్రూప్ త్రీ లోనే ఎస్సీ మాల దాని అనుబంధ ఇరవై కులాలకు న్యాయం చేయాలని కేటీఆర్ ను వారు కోరారు.

## ప్రియ మిల్క్ పార్లర్‌ను ప్రారంభించిన

# బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 08 :** వీణవంక మండలం కేంద్రంలో ప్రియ మిల్క్ పార్లర్‌ను కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పాలు పాల తో తయారైన ప్రొడక్ట్స్ అందుబాటులో తీసుకోవాలని ఆలోచన మంచిది గత 20 సంవత్సరాల నుంచి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో సేవాలాందిస్తూ ప్రియా మిల్క్ పార్లర్ వాళ్ళు ఇంకా ఇలాంటి సంస్థలు ప్రతి పల్లెల్లో విస్తరించాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో నీల కుమారస్వామి, రాయిశెట్టి లత,ప్రియా సేల్స్ మేనేజర్ డైరెక్టర్ నర్సింగారావు దాసారపు ప్రభాకర్,గంగాడి తిరుపతిరెడ్డి జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,రామిడి ఆదిరెడ్డి, మదన్మోహన్ రెడ్డి, రవీందర్ కొమురయ్య, వెంకటేష్,వినోద్,శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.